ప్రతి ఒక్కరూ అనాథలకు సహాయ పడాలి

అనాథపిల్లలకు రెయిన్ కోట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్ జూన్ 16: ప్రతి ఒక్కరూ అనాథలకు సహాయ పడాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి గౌడవెల్లి గ్రామంలోని కృషి ఓం అనాథాశ్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకోగాఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా రెఇయన్ కోట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, రణదీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ, హేమంత్ రెడ్డి, పెంటయ్య, జైపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

శామీర్‌పేట, జూన్ 16: రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని 1034 రైతు వేదికల్లో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లాలోని మూడుచింతపల్లి రైతు వేదిక నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్,అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ మనుచౌదరి ఆదేశం

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 16: ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 86 ఫిర్యాదు వచ్చి నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం లో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు. దరఖాస్తు లు తిరస్కరిస్తే ఎందుకు తిరస్కరి స్తున్నారో అర్జీదారులకు విషయాన్ని తప్పనిసరిగా వివరంచాలని సూచిం చారు.వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● **ఘటకేసర్:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని అధికారిక కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులను అగౌరవపరిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఉమ్మడి మండల టీడీపీ అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్ కలెక్టరేట్ కార్యాలయం సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం నూతన కలెక్టర్ మను చౌదరిని విన్నవించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరసింగ్ రావు, నాయకులు సుదర్శన్ రెడ్డి, పల్లె మధు, హరినాథ్‌రెడ్డి, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● **పోచారం:** పోచారం మున్సిపాలిటీ కాచివానిసింగారం పరిధిలోని ముత్త్వేలిగూడ గ్రామంలో రోడ్డు ను ఆక్రమించి నిర్మాణాలు జరపుతున్నారని గ్రామస్తులు సోమవారం కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్1, సర్వే నంబర్ 83 పక్కపక్క స్థలాలు అయితే 83 సర్వే నంబర్‌తో స్థలాన్ని కొనుగోలు చేసి, సర్వే నంబర్ 1స్థలంలో రోడ్డును ఆక్రమిస్తు నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీ వాసులు కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.30 ఫీట్ల రోడ్డును 9పీట్లు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, పరిశీలించి కమిషనర్,రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

● **మల్కాజిగిరి :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల ను పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజావాణిలో డీసీ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భం గా డీసీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్గత రోడ్లు, ఇందిర మ్మ ఇండ్లు, మౌలిక వసతులు కల్పించాలని ఫిర్యాదులు వచ్చాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీకాంత్, సూపర్ ఇంటెలిజెంట్ స్వామి నారాయణ ,డీఈ రఘు, మల్లికార్జునగౌడ్, సురేందర్ రెడ్డి, లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


ఘటకేసర్: అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న అఖిలపక్ష నాయకులు శ్రీనివాస్ గౌడ్

బోనాల నిధుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

రామంతాపూర్/కాప్రా, జూన్ 16: బోనాలపండుగ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్న సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో బోనాల పండుగ నిర్వహించే ఆలయకమిటీల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ మేరకు ఏఎస్‌రావు నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. బోనాల పండుగ నిధులను పొందేందుకు ఉప్పల్‌లోని ఎన్‌జీఆర్ఐ హనుమాన్ ఆలయం వద్ద దరఖాస్తు ఫారాలు ఇస్తారని , ఆలయకమిటీ లెటర్ హెడ్‌పై దరఖాస్తు చేసుకోవడంతో పాటు, ఆలయం బ్యాంకు అకౌంట్ వివరాలను, మేనేజింగ్ అథారిటి ఆధార్‌కార్డు వివరాలను, ఫోన్ నంబర్లను పొందుపర్చడంతో పాటు ఆలయం పొటోలను, బిల్లులతో సహా యుటిలైజేషన్ సర్టిఫికెట్, గత సంవత్సరం చెక్కు జిరాక్స్ ప్రతిని, రెండు రెవెన్యూ స్టాంపులను జత పర్చాల్సి ఉంటుందని తెలిపారు.

కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల్లో రాయితీలు కల్పించాలి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

చర్లపల్లి, జూన్ 16 : కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కల్పించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి కాలనీల సమాఖ్య ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేటర్, ప్రైవేట్ విద్యసంస్థల్లో ఫీజులలో రా యితీ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే బండా రి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్య సంస్థలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో కార్మిక, పేద, మధ్య తరగతి కుటుంబాలు అధికంగా ఉన్నాయని, ఆ విద్యార్థులకు ఫీజుల్లో రాయితీలు కల్పించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో సీసీఎస్ అధ్యక్షుడు పద్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మహేశ్‌గౌడ్, అనిలారెడ్డి, భాగ్యలక్ష్మి, కళావతి, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

రామంతాపూర్, జూన్ 16: హబ్సిగూడ డివిజన్‌లోని శోభననగర్ కాలనీలోని ఉద్యానవనంలో సోమవారం రూ.3.60లక్షలతో పచ్చనిగడ్డి,పూల మొక్కలు ,గ్రీన్ మ్యాట్ ఏర్పాటు పనులను కార్పొరేటర్ చేతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

తడి,పొడి చెత్తను వేరు చేయాలి

తడి,పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ భాస్కర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 16:తడి-పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు వేరుగా చేసి చెత్త ఆటోల్లో వేయాలని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి సూచించారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం మున్సిపల్ పకరిధిలోని ఈస్ట్ గాంధీ నగర్, శ్రీ సాయి కాలనీలో సీసీ రోడ్డు పనులను కమిషనర్ ప్రారంభించారు. అనంతరం రాంపల్లి సుచిత్ర కాలనీలో నాలాను పుడిక తీత పనులను కమిషనర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మేనేజర్ సురేష్ రెడ్డి, అధికారులు తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని కమిషనర్ భాస్కర్ రెడ్డి సూచించారు. నాగారం మున్సిపాలిటీ గోధుమకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత పుస్తకాలు, స్కూల్ యూనిఫారం మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సురేష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ 'అంతిమ యుద్ధాన్ని' వెంటనే ఆపాలి

గోడపత్రికను ఆవిష్కరణ చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

జవహర్‌నగర్,జూన్ 16: ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధాన్ని వెంటనే ఆపేయాలని, మోదీ ప్రభుత్వం కాల్పల విరమణ ప్రకటించి మవోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని న్యూడెమెక్రసీ రాష్ట్ర నాయకురాలు అనురాధ డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ నెల 17న ధర్నాచౌక్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం న్యూడెమెక్రసీ రాష్ట్ర నాయకురాలు అనురాధ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్ అంబేద్కర్ చౌరస్తాలో గోడపత్రికను ఆవిష్కరణ చేశారు.కార్యక్రమంలో నాయకులు షేక్‌షావలి, అల్లూరి సావిత్రి, దశరథ, వెంకటాద్రి, స్వరూప, మల్లేష్, ఆంజనేయులు, పరమేష్, రవిచారి, వెంకటాచారి, యాదయ్య, సునిత, కుర్మయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దోమల సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలి

రామంతాపూర్, జూన్ 16 : నాచారంలో దోమల సమస్యను తక్షణమే పరిష్కారం చేయాల ని ఎల్బీనగర్ జోన్ ఎంటమాలజీ ఎస్ఈగా బాధ్యతలు తీసుకున్న మాధవరెడ్డి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయి జెన్ శేఖర్ కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాచారం పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ రమేష్ సూపర్వైజర్ నరసింహా పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేద్దాం

కాప్రా,జూన్16: ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నగరంలోని ఇందిరాపార్కు వద్ద మంగళవారం నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సీపీఐ, సీపీఎం నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం పార్టీల నేతలు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో పార్టీ నాయకులు

శామీర్‌పేట: తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో ఉమ్మడి శామీర్‌పేట మండల బీఆర్ఎస్ శ్రేణులు.

మల్కాజిగిరి, జూన్ 16 : కాంగ్రెస్ పార్టీ ఎన్ని కేసులు పెట్టిన ఎదుర్కొంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరు అవుతున్న సందర్భంగా కేటీఆర్‌కు మద్దతుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ భవన్‌కు కార్పొరేటర్లు, నాయకులు తరలివెళ్లారు.కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పరశురాంరెడ్డి, అంజయ్య, వెంకన్న, రాము యాదవ్, ఏకే మురుగేష్ , అనిల్ కిశోర్, జీకే హనుమంత రావు, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, భాగ్యానంద్, సత్యనారాయణ, ఉస్మాన్, ఉపేందర్, నరేందర్ రెడ్డి, రమేష్ ,పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాసులు, శరణ్ గిరి, సురేష్, హేమంత్ పటేల్, చిందం శ్రీనివాస్, అరుణ్ రావు, నర్సింగ్ రావు, వాసు,సాయి గౌడ్, సుమన్ గౌడ్, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ భవన్‌కు తరలిన శ్రేణులు

తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి సాంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి

పీర్జాదిగూడ: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సంఘీభావంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్, ఏసీబీ ఆఫీసుకు వద్దకు తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు.

యువకుడు అదృశ్యం

దినేష్ (ఫైల్)

శామీర్ పేట,జూన్16: యువకుడు అదృశ్యమైన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. తూంకుంటకు చెందిన ము దావత్ గోపాల్‌నాయక్ కుమారుడు దినేష్ (19). చదువు ఆపేసి ఏ పని చేయకుండా ఇంట్లోనే ఉంటున్నారు. చదువుకోవాలని తండ్రి ఎంత చెప్పిన వినలేదు. ఈ విషయంలో దినేష్‌ను మందలించాడు. గతనెల 18న పని కోసం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో పరిసర ప్రాంతాలు, బం ధువులు వద్ద వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

గంజాయితో పట్టుబడిన వ్యక్తి రిమాండ్

పీర్జాదిగూడ జూన్ 16: గంజాయితో పట్టుబడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కోల్‌కతాకు చెందిన మహ్మద్ అదిల్ చెంగిచెర్ల మేకల మండిలో లేబర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా హనుమాన్ నగర్ కాలనీలో అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అక్రమంగా కలిగి ఉన్న 30 గ్రాము ల గంజాయిని స్వాధీన పరుచుకుని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు.గంజాయిని మహారాష్ట్ర నుంచి వచ్చి మేకలు విక్రయించే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కి తరలించిన పోలీసులు తెలిపారు.

సమస్యలను పరిష్కరిస్తా:ఎంపీ ఈటల

ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని సైదోని గడ్డ తండాలో పర్యటించిన ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ రూరల్, జూన్ 16: ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని సైదోని గడ్డ తండా, శ్రీరంగవరం గ్రామాల్లో సోమవారం ఎంపీ ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా తండా తండాలో నెలకొన్న మురికి కాలువ,వీధి లైట్ల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తండాతో పాటు శ్రీరంగవరం గ్రామంలోనీ పాఠశాలలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి అక్కడ నూతనంగా నిర్మిస్తున్న నిర్మాణ పనులను పర్యవేక్షించారు.

అంగన్‌వాడీల్లో పిల్లలను చేర్పించాలి

అల్వాల్‌లో బడిబాటలో భాగంగా ప్రచారం చేస్తున్న సీడీపీవో స్వాతి

మల్కాజిగిరి జూన్ 16: పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్తో తమ పిల్లలను చేర్పించాలని అల్వాల్ ప్రాజెక్ట్ సీడీపీవో స్వాతి కోరారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా బస్తీలు కాలనీల్లో రెండున్నర నుంచి ఐదు సంవత్సరాల్లోపు పిల్లల్ని పంపించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సుధా కీర్తి, బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రూప పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జీవీకే ఈఎంఆర్ఐ తోడ్పాటు

రూ.5 లక్షల చెక్కును అందజేస్తున్న సంస్థ హెచ్ఆర్ సుధాకర్.

శామీర్‌పేట, జూన్ 16 : ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక తోడ్పాటునందించి జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ ఉదారతను చాటుకుంది. జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో 104 ప్రాజెక్టులో హెల్త్ అడ్వైసర్ ఆఫీసర్‌గా పని చేస్తూ జీ.శైలజ మోహన్ గత నెల 25న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సంస్థ హెడ్ సుధాకర్ సోమవారం బాధిత కుటుంబీకులకు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో 108 హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.

శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ షురూ

రామంతాపూర్‌లో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి.

రామంతాపూర్ జూన్ 16: వర్షాకాలం నేపథ్యంలో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు సోమవారం ప్రగతి నగర్,శారద నగర్ ప్రాంతాల్లో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. .ఈ ప్రత్యేక డ్రైవ్‌లో డీఈ చందన, వెంకటరెడ్డి , మోహన్, బాలరాజు యాదవ్, వెంకట్ రెడ్డి,రానా ప్రతాప్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

CAUTION NOTICE

All the General public are hereby informed that my client Srirangam Vamsi Krishna Represented by Morishetti Shekar has entered into agreement of sale with Ammulboirama Rama and Kotte Srinivasulu for purchase of residential house on Plot No. 7, Survey Number 45 (Part admeasuring 200 Sq.yards with built-up area of 423.0 Sq.feet) consisting of Ground Floor + First Floor house, Ward Number 01, Block Number 02, Vinayak Nagar, Phase 3, Yellareddyguda, Kapra, Medchal-Malkajgiri District and paid substantial amount towards advance and part sale consideration amount and intending to finalize the sale transaction within short time.

If any person/s has any objection for the proposed sale transaction may approach the undersigned within 7 days along with all relevant documents. If no person having objection, my client would proceed with sale transaction and any objection raised after 7 days shall not be considered.

M. ANAND KUMAR, Advocate
H.No. 10-3-32/14 & 15, Flat No. 501, Manju Mansion, East Marredpally, Secunderabad-26,
Cell Nos. 9059715590, 9848949386.